ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 ఫిబ్రవరి,10,2015

దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘనవిజయం సాధించటం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ నాయకత్వాన్ని ఆహ్వానించటం ద్వారా దిల్లీ ప్రజలు సరైన తీర్పు చెప్పారని కేసీఆర్ అన్నారు. ప్రజలు సాంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా ఆలోచిస్తున్నారనడానికి దిల్లీ ఫలితాలు ఒక ఉదాహరణ అన్నారు. ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్ కు కేసీఆర్ అభినందన సందేశం కూడా పంపారు. ప్రజలు అవినీతి రహిత, పారదర్శక పాలనను కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పడాలనే ప్రజాస్వామ్య ఆకాంక్షను కూడా ఆమ్ఆద్మీ పార్టీ గతంలో బలపరిచిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. కేజ్రీవాల్ నాయకత్వంలో దిల్లీ అన్ని రంగాల్లో పురోగమించాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

..........................................................................................................

సిపిఆర్ఓ టు సియం